# పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


దేవరకొండలోని కూరగాయల మార్కెట్లో మహిళతో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 27: పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో రూ.100 కోట్ల నిధులతో అండర్ డ్రైనేజీ , సీసీ రోడ్ల పనులు చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని ఆయన గుర్తు చేశారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మరో రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన చెప్పారు. రైతుల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటేయాలని ఆయన కోరారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ కుల వృత్తుల వారికి అండగా ఉంటుందని ఆయన చెప్పారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా రూ.16వేలు అందించనున్నట్లు ఆయన చెప్పారు. సౌభాగ్యలక్ష్మితో మహిళకు రూ.3వేలు అందించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పట్టణాభివృద్ధికి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమర, జయప్రకాశ్‌నారాయణ, నీల రవికుమార్, గాజుల అంజనేయులు, తౌఫిక్ ఖాద్రీ, గాజుల రాజేశ్, ఇలియాస్, జానిబాబా తదితరులున్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రమార్ గెలుపు కోసం ప్రచారం


గుడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పీఏపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


యాపలపాయతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


డిండిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మాల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుడిపల్లి, నవంబర్ 27: మండ కేంద్రంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం గుడిపల్లిలో సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సరితానరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపటారు. ఎస్సీ కాలనీలో ఎర్ర యాదగిరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

## పెద్దఅడిశర్లపల్లిలో...

పెద్దఅడిశర్లపల్లి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేరా మణిపాల్ రెడ్డి, గోర్ల శ్రీనువాస్, మహేందర్, ధర్మాపురం శ్రీనువాస్, కోటి తదితరులున్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం..

చందంపేట: కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని యాపలపాయతండా, రేకులగడ్డ, గాగిళ్లాపురం, పోలేపల్లి, పాత తెల్దేవర్‌పల్లి, ఉస్మాన్‌కుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుశీల శంకర్‌నాయక్, నెహ్రూనాయక్, దేవానాయక్, పార్వతి, నారాయణరెడ్డి, బుజ్జినాయక్, మకట్‌లాల్, నర్సయ్య, వెంకటయ్య, మోహన్‌క్ష్న, మహేశ్, సాయిలు, కొండల్‌రెడ్డి, రామకృష్ణ, కల్యాణ్ నాయక్, మోతీలాల్, శివ పాల్గొన్నారు.

## పోలేపల్లిలో..

చందంపేట సర్పంచ్ గోసుల కవిత అనంతగిరి ఆధ్వర్యంలో పోలేపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో శివ, శ్రీశైలం, శ్యామల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలువాలి

డిండి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలువాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం డిండి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు మోడల్ ఇవిఎంలో కారు గుర్తుపై వేలితో ఒత్తి ఓటు వేసే విధానాన్ని చూపిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓ టేసి రవీంద్ర కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ మేకల సాయమ్మ, నాయకులు గిరమోని శ్రీనివాసులు, గుర్రం రాములు, మేకల కాశన్న, పున్న లింగమయ్య, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, రవిచౌహాన్, సురేష్, ఈశ్వరయ్య, శ్రీశైలం, సతీష్, తిరుపతయ్య, కలీం, బాలయ్య, ప్రమీల పాల్గొన్నారు.




## కారు గుర్తుపై నొక్కాలి

మాల్: మన పథకాలు కొనసాగాలంటే కారు గుర్తు మీద నొక్కాలని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఖాలీద్ అన్నారు. సోమవారం మండలంలోని కుర్మేడు, తీదేడు, గొల్లపల్లి, వింజమూర్, గొడకొండ్లలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


పోలేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

ఇంటర్వ్యూ Interview

- డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- నియోజకవర్గంలో 1.60లక్షల ఎకరాలకు సాగునీరు
- దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రం చేస్తాం
- ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ, నవంబర్ 27: దేవరకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. మరోసారి గెలిపిస్తే మిగిలిన పనులు పూర్తి చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో డిండి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసి 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందిం చనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.12వేల కోట్ల అభివృద్ధి ప నులు పూర్తిచేశామన్నారు. సోమవారం నమస్తే తెలంగాణతో పలు అంశాలు చర్చించారు.

## చురుగ్గా ఐదు లిఫ్టుల పనులు

నియోజకవర్గంలోని చందంపేట, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాల్లో ఐదు లిఫ్ట్‌లను రూ.600 కోట్లుతో నిధులు మంజూరు చేసుకొని పనులు చేపట్టాం. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ముంపునకు గురైన రైతులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఉంటే సీఎం కేసీఆర్ చొరవ తీసుకొని ఐదు లిఫ్ట్‌ల ద్వారా గుట్టుల ప్రాంతంలో సాగునీరు అందించి పచ్చదనంగా ఉండాలని లిఫ్ట్‌లను మంజూరు చేశాం. ఇప్పటికే ఐదు లిఫ్ట్‌ల పనులు టెండర్లు పూర్తయి పనులు చురుకుగా సాగుతున్నాయ్. మూడోసారి కేసీఆర్ సీఎం కాగానే ఆ లిఫ్ట్‌లను పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం. గుట్టల ప్రాతంలో రైతులు సంతోషంగా రెండు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలనేదే సీఎం కేసీఆర్ ఆశయం.

## రూ.6340 కోట్లతో డిండి ఎత్తిపోతల పనులు

నియోజకవర్గంలో సాగునీరు అందించేందుకు రూ.6340 కోట్ల నిధులతో డిండి ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాం. నాలుగో సారి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తా. ఇప్పటికే గొట్టిముక్కల, సింగరాజ్‌పల్లి ప్రాజెక్టులు 95 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 3 రిజార్వాయర్ల పనులు కొనసాగుతున్నాయి. మళ్లీ ఎమ్మెల్యేగా గెల్చిన అనంతరం రిజర్వాయర్లు పనులు పూర్తి చేసుకొని సాగునీరు నియోజకవర్గంలో అందిస్తాం.

## రూ.5కోట్లతో పర్యాటక పార్కు

రాష్ట్రంలో దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తా. ఇప్పటికే ఖిల్లాలో పర్యాటక పార్కుకు రూ.5కోట్లతో అభివృద్ధి పనులు చివరి దశలో ఉన్నాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే పనులు పూర్తి చేసి పర్యాటక కేంద్రంగా గుర్తింపు ఉండేలా చేస్తా.

## రూ. 100 కోట్లతో దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి

దేవరకొండ మున్సిపాల్టీని రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి చేయనున్నాం. ఇప్పటికే రూ.100 కోట్ల నిధులచే అండర్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిధులు పనులు పూరి చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాం. సీఎం కేసీఆర్ మళ్లీ అధికారం చేపట్టగానే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు మంజూరుకు కృషి

దేవరకొండలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తా. దీంతో పాటు ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేయనున్నాం. మళ్లీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే మిగిలిన పనులు త్వరతిగతిన పూర్తి చేస్తాం.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మాల్,నవంబర్ 27: చింతపల్లి మండల కేంద్రంలోని షిర్డీ సాయి బాబా ఆలయం, కుర్మేడు, గొడకొండ్లలోని రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి సాయి బాబా ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు, బాబాకు ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం కోటీ దీపోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.